నేటి దినపత్రిక
17వ
# సూర్య
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
శనివారం,29 జూన్ 2024 | 8 పేజీలు

## మంత్రి నారాయణకు కార్పొరేషన్ సమస్యలు తెలిపిన ఎమ్మెల్యే బడేటి



**ఏలూరు,మేజర్‌న్యూస్:**ఏలూరు పేరుకే కార్పొరేషన్ అని,పాలనా స్థాయి మున్సిపాల్టీకే పరిమితమైపోయిందని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి అన్నారు. ఏలూరు కార్పొరేషన్‌ను సమూల ప్రక్షాళన చేసేందుకు శ్రీకారం చుట్టిన ఆయన పూర్తిస్థాయి చర్యలపై దృష్టి సారించారు. ఇందులో భాగంగా మంగళగిరిలో రాష్ట్ర మున్సిపల్ శాఖా మంత్రి పి.నారాయణను శుక్రవారం కలిసిన ఎమ్మెల్యే బడేటిచంటి.ఏలూరు కార్పొరేషన్ వ్యవహారంలో పలు అంశాలను ఆయన దృష్టికి తీసుకు వెళ్ళారు.పేరుకే ఏలూరు కార్పొరేషన్ అని,స్థాయిమున్సిపాలిటీకే పరిమితమైందని వెల్లడించారు. ఇందుకుపలు ఉదాహరణలను మంత్రి నారాయణకు ఎమ్మెల్యే చంటి వివరించారు. దీనికి కారణాలపై సమగ్ర విచారణ చేసిన అనంతరం కార్పొరేషన్‌లో పలుకీలకపోస్టుల అవసరాలను గుర్తించామన్నారు.

- తరువాయి 2లో..

### బాధితులకు
# అన్ని విధాలుగా అండ

**: మంత్రి కొలుసు పార్థసారథి**



**ఆగిరపల్లి,మేజర్‌న్యూస్:** మండల పరిధి ఈదర గ్రామంలో మొన్న గురువారం ఉదయం ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ గురై మరణించిన దొండపాటి రామదాసు కుటుంబాన్ని పరామర్శించి,అన్ని విధాలా కుటుంబాన్ని ఆదుకుంటానని రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార, పౌర సంబంధాలశాఖ మంత్రి కొలుసు పార్ధ సారధి హామీ ఇచ్చారు.నిన్న ఉదయం విద్యుత్ షాక్కి గురయిన రామదాసు తల్లి నాగరత్నం 60 రక్షించే ప్రయత్నంలో కొడుకు దొండపాటి రామదాసు 40 మృత్యువాత పడ్డాడు.తల్లి కొడుకు ఇద్దరు ఒకే సారి మరణించడంతో రామదాసు కుటుంబం శోక సముద్రంలో ఉండి కన్నీరు మున్నీరుగా విలపిస్తున్న వారి కుటుంబాన్ని మంత్రి ఓదార్చారు.మంత్రికొలుసు పార్థసారథి పరామర్శించిన వెంటనే విద్యుత్ ఎస్ఈ,డ్వాక్రాసంబంధించిన డి.ఆర్, డి.ఎ.పి.డి, అధికారులుతో మాట్లాడి డిపార్ట్మెంట్ పరంగా వచ్చే ఇన్సూరెన్సులు తక్షణమే వచ్చేలా చూడాలని అధికారులకు ఆదేశించారు. వారికుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకునే బాధ్యత మా ప్రభుత్వానిదని మంత్రి భరోసా ఇచ్చి కుటుంబాన్ని ఓదార్చారు. మంత్రివర్యులు వెంట గ్రామసర్పంచ్‌లు దొండపాటి ఏడుపాదం, నక్కనబోయిన వేణు,అరేపల్లిశ్రీనివాసరావు, చిట్నేని శివరామ కృష్ణ, తహసీల్దార్, పార్టీ నాయకులు, కార్యకర్తలు అధికారులు ఉన్నారు.




### ప్రజలు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ ఫోన్ నెంబర్ 9491041188కు వాట్సాప్ ద్వారా తెలియజేయవచ్చు

**ఏలూరు,మేజర్‌న్యూస్:** ప్రజలు తమ సమస్యలు,ఫిర్యాదులను వాట్సాప్ ద్వారా జిల్లా కలెక్టర్ వారి దృష్టికి తీసుకురావచ్చు. ప్రజలు తమ పరిసరాలలో తాము ఎదుర్కుంటున్న సమస్యలు లేదా తమ దృష్టికి వచ్చిన సామజిక సమస్యలు లేదా ప్రభుత్వం నుండి అందే పెన్షన్, రేషన్ పంపిణీ,తదితర సేవలకు సంబంధించి ఏదైనా ఫిర్యాదు చేయదలిస్తే జిల్లా కలెక్టర్ ఫోన్ నెంబర్ 9491041188కు నేరుగా వాట్సాప్ ద్వారా తెలియజేయవచ్చు.

## ప.గో.జిల్లా కలెక్టర్‌గా నాగరాణి బాధ్యతలు స్వీకారం



**భీమవరం,మేజర్‌న్యూస్:** పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ గా సి.నాగరాణి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. మధ్యాహ్నం 1.30 గంటలకు కలెక్టరేటుకు చేరుకున్న ఆమెకు జిల్లా జాయింటు కలెక్టరు సి.వి. ప్రవీణ్ ఆదిత్య, జిల్లా రెవెన్యూ అధికారి జె.ఉదయ భాస్కర రావు ఘనంగా స్వాగతం పలికారు.అనంతరంకలెక్టర్‌ఛాంబర్లోనికి ప్రవేశించి, బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా జిల్లాకలెక్టర్ సి.నాగరాణి మాట్లాడుతూ జిల్లా అభివృద్ధికి తమవంతు కృషి చేస్తానని, అన్ని రంగాల్లో అభివృద్ధి పథాన నడిపిస్తానని తెలిపారు.ప్రభుత్వ ప్రాధాన్యతలకు అనుగుణంగా కార్యక్రమాలను ముందుకు తీసుకువెళతామని అన్నారు. గతంలో తాను వివిధ హెూదాల్లో పని చేసానని, అన్ని శాఖలుపై అవగాహన ఉందని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు.

- తరువాయి 2లో..



## కేంద్ర మంత్రి గడ్కరితో ఎంపి మహేష్ కుమార్ భేటీ

**న్యూఢిల్లీ/ఏలూరు,మేజర్‌న్యూస్:**పార్లమెంట్ భవనంలో కేంద్ర రోడ్లు,రవాణాశాఖమంత్రినితిన్‌గడ్కరి కార్యాలయంలో శుక్రవారం ఏలూరు ఎంపి పుట్టా మహేష్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గంలో గడిచిన 5సంవత్సరాలలో రోడ్డు, రహదారుల ప్రస్తుత అద్వాన పరిస్థితిని వివరిస్తూ, వాటి మరమత్తుల నిమిత్తం నిధులను మంజూరు చేయాలని కోరారు. అందుకుకేంద్రమంత్రి సాను కూలంగా స్పందించారని ఎంపి మహేష్ కుమార్ తెలిపారు.

## మున్సిపల్ కార్పొరేషన్‌గా భీమవరం

- రూ 30 లక్షలు దుర్వినియోగం చేసిన సీఆర్పీలపై చర్యలు తప్పవ్
- మున్సిపల్ అధికారులతో ఎమ్మెల్యే అంజిబాబు సమీక్ష




**భీమవరం,మేజర్‌న్యూస్:** భీమవరం పట్టణం ఇకా మున్సిపల్ కార్పొరేషన్ అవ్వాల్సిందేనని, విలీనంకు ఉన్న అభ్యంతరాలను తొలగిస్తామని ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం మున్సిపల్ కార్యాలయంలో జరిగిన అన్ని శాఖల అధికారుల సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే అంజిబాబు పాల్గొని మాట్లాడారు. రాయలం,చిన అమీరంలో ఉన్న కోర్టు కేసులను తొలగిస్తామని,మున్సిపల్ కార్పొరేషన్ చేయడానికి అన్ని అడ్డంకులను తొలగిస్తామని అన్నారు. డ్వాక్రా గ్రూపు రాజకీయ పార్టీలకు ప్రతినిధులుగా మారిపోయారని, ఎన్నికల్లో రాజకీయం డ్వాక్రా గ్రూపుల చుట్టూనే తిరిగాయని, పద్ధతి మార్చుకోవాలని, మాకే కాదు ఏ పార్టీకి వత్తాసు పలకవద్దని, సంఘాలఅభివృద్ధికి దృష్టి సారించాలని అన్నారు. గతంలో మున్సిపాలిటిలో ముగ్గురు సిఆర్పిలు రూ 30 లక్షలు దుర్వినియోగానికి పాల్పడ్డారని, వారిపై ఎందుకు చర్యలు తీసుకోలేదని, కేసులు ఎందుకు నమోదు

- తరువాయి 2లో..

# 11,235 మందికి పెన్షన్లు పంపిణీకి ఏర్పాట్లు

## – ఎంపీడీవో రమణారావు



**నర్సాపురం రూరల్,మేజర్ న్యూస్ :** నూతన ప్రభుత్వం పెంచిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు వృద్ధాప్యం, వితంతు, ఒంటరి మహిళ, చేనేత, కల్లుగీత, మత్స్యకార, డప్పు కళాకారులు, చర్మకారులు తదితరుల పెన్షన్లు పంపిణీకి ఏర్పాటు చేస్తున్నట్లు ఎంపీడీవో ఎంవి రమణారావు తెలిపారు. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జూలై నెల 1వ తేదీన మండలంలోని 11,235 మందికి ప్రతి నెల పెన్షన్లు అందిస్తున్నట్టు ఆయన తెలిపారు. జూలై నెల 1వ తేదీనసెక్రటేరియట్‌సిబ్బంది ఇతర అధికారులతో అందించనున్నట్లు ఆయన తెలిపారు. హెచ్ఐవి పెన్షన్లు రూ 3,000నుండి4000, వికలాంగులకు రూ.3000 నుండి రూ 6,000లు, బోదకాలు, డయాలసిస్ పెన్షన్ రూ5,000 నుండి 10,000,పూర్తిగా మంచానికి పరిమితమైన పక్షవాత వ్యాధిగ్రస్తులు పింఛను రూ 5,000 నుండి రూ.15000లకు పెంపుదల చేస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినట్లు ఆయన తెలిపారు. ఎన్నికల హామీ మేరకు రూ .3000 నుండి 4000 పింఛను సొమ్ము పెంపుదల జరిగిన పించనుదారులకు మూడు నెలల బకాయి సొమ్ముతో కలిపి రు.7వేలు అందిస్తామన్నారు. వికలాంగులకురు 6వేలు చొప్పున ఉదయం 6 గంటల నుండి పంపిణీ ప్రారంభిస్తామని ఎంపీడీవో రమణారావు తెలిపారు.

# శ్రీ వాసవిలో పాలిటెక్నిక్ మొదటి సంవత్సరం తరగతులు ప్రారంభం



**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్:** శ్రీ వాసవి ఇంజనీరింగ్ కళాశాలలో 2024-24 విద్యా సంవత్సరానకు గానూ పాలిటెక్నిక్ కోర్సుల్లో ప్రవేశాలు పొందిన విద్యార్థులకు మొదటి సంవత్సరం తరగతులను శుక్రవారం ఉదయం ప్రారంభించారు. కళాశాలలో శుక్రవారం ఉదయం నిర్వహించిన తరగతుల ప్రారంభ కార్యక్రమంలో కళాశాల పాలకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు గ్రంధి సత్యనారాయణ, చలంచర్ల సుబ్బారావులు జ్యోతి ప్రజ్వలన చేసి మొదటి సంవత్సరం తరగతులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పదవ తరగతి పూర్తయిన తరువాత విద్యార్థులు ఇంటర్మీడియట్ చదవాలా, పాలిటెక్నిక్ చదవాలా అనే డైలమాలో ఉంటారని కానీ ఇంజనీరింగ్ పట్ల మక్కువ ఉన్నవారు పాలిటెక్నిక్ ను ఎంచుకుంటే మంచి ఫలితాలతో పాటు చక్కని భవిష్యత్తును సాధించడానికి అవకాశం ఉంటుందన్నారు. కళాశాల పాలకవర్గ సంయుక్త కార్యదర్శి పాబోలు వెంకటేశ్వరరావు, కోశాధికారి పేరూరి బాల కాశయ్య, ప్రిన్సిపాల్ డాక్టర్ రత్నాకరరావు, డీన్ స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్ రాంబాబు, పాలిటెక్నిక్ విభాగాధిపతి రామప్రసాద్ తదితరులు ప్రసంగించారు. ప్రారంభంలో సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులకు స్వాగతం పలుకుతూ ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

# పట్టణంలో5,764 మందికి పెన్షన్లు పంపిణీకి ఏర్పాట్లు



**నరసాపురం,మేజర్ న్యూస్:** పట్టణ పరిధి లోని5,764 మందికి జూలై ఒకటో తేదీన 6 గంటల నుండి పెన్షన్లు పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కే వెంకటేశ్వరరావు తెలిపారు.

జిల్లా ఉన్నతాధికారుల ఆదే శాల మేరకు వృద్ధులు, వితంతువులు, గీత కార్మికులు, తదితరులకు గతంలో ఇచ్చే 3000 పెన్షన్ను ప్రభుత్వం నాలుగు వేలకు పెంచినట్లు, గత మూడు నెలలకు సంబంధించి మరో మూడు వేలు కలిపి 7000 అందించనున్నట్లు తెలిపారు. వికలాంగులకు 6000, డయాలసిస్, ఇతర దీర్ఘకాలిక రోగులకు ప్రభుత్వం పెంచిన సొమ్మును అందించేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. పట్టణంలోని 15 సచివాలయాల పరిధిలో సంబంధిత సిబ్బంది ఇంటింటికి వచ్చి పెన్షన్ అందిస్తారని, లబ్ధిదారులు ఎవరు బ్యాంకుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదని కమిషనర్ తిరుపారు.

# మృతుడు లాగు బాలయ్య పిల్లల చదువులకు ఎమ్మెల్యే వితరణ

## – 20 వేల ఆర్థిక సహాయం చేసిన రోషన్ కుమార్



**జంగారెడ్డి గూడెం,మేజర్ న్యూస్:** జంగారెడ్డిగూడెం మండలం నాగులగూడెం గ్రామానికి చెందిన లాగు బాలయ్య కొంతకాలం క్రితం గుండె పోటుతో మరణించారు తర్వాత, వారి ఇద్దరు అమ్మాయిల చదువు పార్టీ బాధ్యత తీసుకుంది అయితే ఇదే విషయాన్ని చింతలపూడి నియోజకవర్గం శాసన సభ్యులు సొంగా రోషన్ కుమార్‌దృష్టికినాయకులుతీసుకువెళ్లగావెంటనే శాసన సభ్యులు స్పందించి,ఆపిల్లలచదువుల నిమిత్తం ఆర్థిక సహాయంగా 20వేలు రూపాయలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎలాంటి పరిస్థితులలోఅయినా చదువు ఆగకూడదు , విద్య వలనే మంచి భవిష్యత్ ఉంటుంది. ఎలాంటి ఇబ్బంది ఉన్నా నేను అండగా ఉంటానని ఆ కుటుంబానికి హామీ ఇచ్చారు.

# డయేరియా కేసులకు ప్రత్యేక విభాగం



**నూజివీడు,మేజర్ న్యూస్:** ఏరియా ఆసుపత్రిలో డయేరియా కేసుల చికిత్సకు ప్రత్యేక విభాగం ఏర్పాటు చేశారు. డయేరియా బాధితులకు ప్రత్యేక చికిత్స అందించేందుకు సిబ్బందిని కూడా ప్రత్యేకంగా కేటాయించారు.

## 11 నుండి బీసీ స్టడీ సర్కిల్ ద్వారా డీఎస్సీకి ఉచిత శిక్షణ

**ఏలూరు,మేజర్ న్యూస్:** బి.సి స్టడీ సర్కిల్, ఏలూరులో డిఎస్సీ పరీక్షకు బిసి,ఎస్సీ,ఎస్టీ,కి సంబంధించిన ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలోని అభ్యర్థులకు జూలై .11నుండి డిఎస్సీ ఉచిత శిక్షణ తరగతులు ప్రారంభిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి, అర్హత కలిగిన బిసి, ఎస్సీ,ఎస్టీ, అభ్యర్థులు బి.సి. స్టడీ సర్కిల్ కార్యాలయములో జూలై 8వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవలెను. అభ్యర్థులు ఎస్ఎస్ సి, ఇంటర్, డిగ్రీ, బిఇడి, టిటిసి, కుల ధృవీకరణ పత్రం, ఆదాయ ధృవీకరణ పత్రం,ఆధర్ కార్డ్, బ్యాంక్ అక్కౌంట్ జిరాక్స్ కాపీలు, రెండు- పాస్పోర్ట్ సైజు ఫోటోలతో వచ్చి అభ్యర్థులు నేరుగా బి.సి.స్టడీ సర్కిల్ కార్యాలయములో దరఖాస్తు చేసుకోవలెను. ఎంపిక కాబడిన అభ్యర్థులకు 60 రోజుల పాటు ఉచిత శిక్షణతో పాటు స్టయిపెండ్ ఒక్కొక్క నెలకి రూ.1500 చొప్పున రెండు నెలలకి రూ.3 000, బుక్స్‌ఎలవెన్స్ రూ.1000, కూడా అభ్యర్థులకు ఇవ్వబడును,ఇతర వివరములకు బి.సి. స్టడీ సర్కిల్, డా.బి.ఆర్.అంబేద్కర్ మున్సిపల్ కార్పొరేషన్ ఇంగ్లీష్ మీడియం యూపీ స్కూల్,వెన్నవల్లివారి పేట,ఏలూరు నందు గాని లేదా ఫోన్: 9912394799,8341991001 ద్వారా సంప్రదించవచ్చున్నారు.

# రోగులకు మెరుగైన సేవలు అందించడమే ధ్యేయం

## – పండితవిల్లూరు ఐపిసిలో ఉచిత మెగా వైద్య శిబిరం



**పోదూరు,మేజర్ న్యూస్:** ఆధ్యాత్మికంతోపాటు, అనారోగ్యంతో ఉన్న వారికి మెరుగైన వైద్య సేవలు అందించడమే మా ధ్యేయమని పండితవిల్లూరు,ఇండియన్ పెంతుకోస్తు చర్చి సీనియర్ పాస్టర్ రెవరెండ్ గెద్దం శామ్యూల్ జాన్సన్ అన్నారు. శుక్రవారం పండితవిల్లూరు గ్రామంలోని ఐపీసీ చర్చి ఆవరణములో న్యూ లైఫ్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో ఏలూరు ఆశ్రమం మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ,మెడికల్ కాలేజీ వారిచే ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించబడినది. నిర్వాహకులు శామ్యూల్ జాన్సన్ మాట్లాడుతూ పండిత విల్లూరు కేంద్రంగా చుట్టుపక్కల గ్రామాలలోని ప్రజలకు ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు,గత ముప్పై సంవత్సరాలుగా సామాజికపరమైన సేవలు,ముఖ్యంగా కరోనా సమయంలో బాధితులకు నిత్యావసరాలు పంపిణీ,ప్రతి సంవత్సరం మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ వారిచే ప్రత్యేక మెగా వైద్య శిబిరాలు,అనాధ పిల్లలకు ఆశ్రయం, వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు సహాయ సహకారాలు అందించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఆశ్రమం హాస్పిటల్ డాక్టర్స్ వై.ఎన్.సాయికృష్ణ(జనరల్ మెడిసిన్),బి.అమృత (ఆప్తాలమాలజిస్ట్), డి.వెంకట్ (పీడియాట్రిక్స్),ఏ.భార్గవ్ (ఆర్థోపెడిక్). పావనిప్రియ (గైనకాలజిస్ట్), సంబంధిత శాఖల నర్సింగ్ సిబ్బంది రెండు వందల యాభై మందిని పరీక్షించి, అవసరమైన రోగులకు ఈసీజీ మరియు 2డి ఎకో,కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐపిసి పాస్టర్ జి.శామ్యూల్ మోర్స్,పాస్టర్ సదమళ్ళ మేరీ శాంతి,గుత్తుల సాల్మన్ దొర,రవికుమార్,చవ్వాకుల భరత్,స్థానిక టిడిపి నాయకులు నెక్కంటి సుబ్బారాయుడు,నామాల ఫణీంద్ర,ఐపీసీ యూత్,వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

# పెన్నులు,పుస్తకాలు పంపిణీ



**ఏలూరు,మేజర్‌న్యూస్:** ఏలూరు శాసన సభ్యులు బడేటి రాధా కృష్ణయ్య చంటి సూచనల ప్రకారం శ్రీ జనార్ధన స్వామి దేవాలయ మాజీ ఛైర్మెన్ విశాల శేషగిరి పడమర వీధి లోక్ నాథా మున్సిఫల్ కార్పొరేషన్ స్కూల్‌లో విద్యార్థులకు పెన్నులు, పుస్తకాలు పంచారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఉమ్మడి జిల్లా విద్యాకమిటీ మాజీ సభ్యులు పులి శ్రీరాములు మాట్లాడుతూ బడేటి చంటి సూచనలు పాటిస్తున్న శేషగిరిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు డి.ఇంద్రాణి,నగర ప్రముఖులు గుద్దటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ దుగ్గిరాల బాలరావమ్మను దర్శించుకున్న మంత్రి పార్ధ సారధి



**ఆగిరపల్లి,మేజర్ న్యూస్:** మండల పరిధి తోటపల్లి గ్రామంలో వెంచివున్న శ్రీ శ్రీ దుగ్గిరాల బాలరావమ్మ అమ్మవారిని రాష్ట్ర గృహనిర్మాణ ,సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి శుక్రవారం దర్శించుకున్నారు.ముందుగా వేదపండితులు పూర్ణకుంభంతో ఆహ్వానం పలికి వేదమంత్రాలతో ప్రత్యేక పూజలు చేసి, ఘనంగా దుశ్శాలువతో సత్కరించారు. తదనంతరం మంత్రి సారథి 108 కొబ్బరికాయలు కొట్టి అమ్మవారికి మొక్కు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అమ్మవారి దయతో నేను నూజివీడు నియోజకవర్గంనుండి విజయం సాధించడమే కాకుండా, మంత్రి పదవి కూడా ప్రసాదించిన అమ్మవారికి జీవితాంతం రుణపడి పడిఉంటానని అన్నారు నా విజయానికి సహకరించిన తెలుగుదేశం, జనసేన, బీజేపి, కార్యకర్తలకు, నాయకులకు నా సహాయ సహకారాలు అందించి,వారి రుణం తీర్చుకుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి నూతలపాటి నాగభూషణం,ఎన్నికలమండల ఇంచార్జ్ నేరుసు సతీష్,గ్రామ సర్పంచ్ అరేపల్లి శ్రీనివాసరావు, ఉమ్మడి కృష్ణా జిల్లా తెలుగు రైతు మాజీ అధ్యక్షులు చిట్నేని శివరామకృష్ణ,,గ్రామ సర్పంచ్ లు నక్కనబోయిన వేణు, దొండపాటి ఏసుపాదం,ఎన్నికల మండల ఇన్చార్జ్ నేరుసు సతీష్, దేవస్థానం మాజీ చైర్మన్ మండవ రామకృష్ణ,దేవస్థానం కార్యదర్శి సురేష్ బాబు తదితరులు ఉన్నారు.

# చింతమనేనిని కలసి కాపాడాలని వేడుకోలు



**పెదవేగి,మేజర్ న్యూస్ :** అనారోగ్యానికి గురైన కుమారుడికి ఆరోగ్య శ్రీ పథకంలో ఏలూరులోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో శస్త్ర చికిత్స చేయిస్తే ఆరోగ్యం కుదుట పడలేదు. సరికదా మరింతగా విషమించింది.ఆ బాలుడుకి మెరుగైన చికిత్సకు ప్రభుత్వం ద్వారా సహకరిస్తానని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు. దీంతో విజయవాడలో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రికి తీసుకెళ్లగా మోతాదుకు మించి యాంటీబయాటిక్స్ మందులు వాడడంతో రోగి కడుపులో పేగులు దెబ్బతిన్నాయి. వైద్యం చేయాలని చెప్పడంతో రూ. 4లక్షలు అప్పుచేసి మరీ వైద్యం చేయించాం. కానీ కుమారుని పూర్తిగా కోలుకోలేదు. మంచానికే పరిమితమైన కుమారుని పరిస్తితిపై తొలుత శస్త్రచికిత్స చేసిన ఆస్పత్రికి వెళ్లి అడుగగా నిర్లక్ష్యంగా సమాదానం చెప్పారు. దీంతో దిక్కుతోచని స్థితిలో మీవద్దకు వచ్చాము. సాయం చేయండి. అంటూ దెందులూరు మండలం కొవ్వలి గ్రామానికి చెందిన గొరిపర్తి కృష్ణకుమారి, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ దగ్గర తనగోడును వెళ్లబోసుకుంది. కొవ్వలికి చెందిన గొరిపర్తి కృష్ణకుమారి కుమారుడు 22 ఏళ్ల గోపి ఆహారం తీసుకునే విషయంలో సమస్య రావడంతో గతనెల ఏలూరులో ఓ ప్రవేటు ఆస్పత్రిలో చూపించారు. ఆరోగ్య శ్రీ పథకంలో శస్త్రచికిత్స చేశారు. అయినప్పటికీ కుమారుని ఆరోగ్యం కుదుట పడకపోయేసరికి విజయవాడ తీసుకెళ్ళారు. అక్కడి గోపీని పరీక్షించిన వైద్యులు అందించిన చికిత్సకు రూ. 4లక్షలు అప్పుచేసి, ఖర్చుచేశారు. గోపి పరిస్థితి ఇలా మారడానికి తొలుత శస్త్రచికిత్స చేసిన ఆస్పత్రిలో మోతాదుకు మించి, యాంటీబయాటిక్ మందులు కారణమని చెప్పారు. మరోసారి శస్త్రచికిత్స చేయాల్సి ఉంటుందని చెప్పడంతో కృష్ణకుమారి. తనకుమారుడు గోపిని తొలుత శస్త్రచికిత్స చేసిన ఏలూరు ఆస్పత్రికి తీసుకెళ్లగా నిర్లక్ష్యంగా సమాదానం చెప్పారు. దీనిపై స్పందించిన ప్రభాకర్, జిల్లా వైద్యాధికారులతోపాటు ఆస్పత్రి వైద్యులతో ఫోన్లో మాట్లాడారు. పేదల ఆరోగ్యం విషయంలో నిరక్ష్యం తగదని, మానవతా దృక్పదంతో. మెలగాలని సూచించారు.

# అవినీతికి పాల్పడిన వారిని ఉపేక్షించేది లేదు

**– కౌన్సిల్ సమావేశంలో**

**ఎమ్మెల్యే నాయకర్ ఘాటు వ్యాఖ్యలు**

**– ఎమ్మెల్యేకి బ్యానర్ కట్టలేదని కౌన్సిలర్లు ధ్వజం**





**నర్సాపురం,మేజర్న్యూస్:**అవినీతికి పాల్పడిన ఏ రాజకీయ నాయకులని, అధికారులను వదిలే ప్రసక్తే లేదని ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ అన్నారు. శుక్రవారంమున్సిపల్కార్యాలయంలో జరిగినకౌన్సిల్సాధారణ సమావే శానికి ముఖ్యఅతిథిగానాయకర్ పాల్గొని మాట్లాడారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన అనంతరం మొదటిసారి మున్సిపల్ సమావేశానికి హాజరైన నాయకర్కు కనీసం స్వాగతం పలికే బ్యానర్ కూడా కట్టలేదని జనసేన కౌన్సిలర్లు ధ్వజమెత్తారు.ఎమ్మెల్యే సమావేశం హాలు లోకి రాగానే మర్యాదపూర్వకంగా వైసిపి కౌన్సిలర్లు లేవలేదని, మొన్నటి వరకు మీ ఎమ్మెల్యే సభలోకి వస్తే మేము గౌరవించలేదా లేచి నిలబడలేదా అని జనసేన కౌన్సిలర్లు, ఇండిపెండెంట్ కౌన్సిలర్ కోటిపల్లి సురేష్ లన్నారు. రాజకీయాలు ఎప్పుడు ఒకేలా ఉండవని మొన్నటి వరకు మాపై మీరు క క్ష సాధించారని మేము అలా చేయకుండా అభివృద్ధిపై దృష్టి సారిస్తామని జనసేన కౌన్సిలర్లు అన్నారు. వైస్ చైర్మన్ కొత్తపల్లి నాని మాట్లాడుతూ పట్టణంలో పారిశుధ్య అస్తవ్యస్తంగా ఉన్నదని, దీనిపై తగిన చర్యలు తీసుకోవాలని,లేకపోతే పట్టణ ప్రజలు అంటువ్యాధులకు గురవుతారని ఆందోళన వ్యక్తం చేశారు. పారిశుధ్యంపై కౌన్సిలర్ వన్నంరెడ్డిశ్రీనివాస్ ఆందోళన వ్యక్తం చేశారు.చైర్ పర్సన్ బర్రె శ్రీవెంకట రమణ, కమీషనర్ డాక్టర్ కే వెంకటేశ్వరరావు, మున్సిపల్ సిబ్బంది, కౌన్సిలర్లు నాయకర్కు బొకే ఇచ్చి స్వార్ధం పలుకారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ హాజరైన మొదటి సారి గాటు వ్యాఖ్యలు చేశారు.గత ప్రభుత్వంలో చేసిన అవినీతి వల్లే వైసిపి నాయకుల్ని ప్రజలు పక్కన పెట్టారని అన్నారు. తమ ఎన్డీయే ప్రభుత్వంలో ప్రజలకు జవాబుదారీగా పనిచేస్తామన్నారు.అభివృద్ధికి,సంక్షేమానికిఅధిక ప్రాధాన్యత ఇస్తామని అన్నారు.అవినీతిచేసినవ ఒక్కరినీ విడిచి పెట్టామన్నారు.గతంలో జరిగిన ప్రతి పనిపై ఆరాతీస్తామని, అవినీతి బయటపడితే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదన్నారు. తాగునీరు, పారిశుధ్య సమస్యను పరిష్కరిస్తామని అన్నారు. చైర్ పర్సన్,బర్రె శ్రీ వెంకటరమణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పట్టణంలోని పలు సమస్యలపై చర్చించారు. మున్సిపల్ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ బీసీ సంఘ నాయకుడు కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్, కొల్లు పెద్దిరాజులు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిశారు.

## ‘దేశం’ రాష్ట్ర అధ్యక్షునికి బండారు శుభాకాంక్షలు



**నర్సాపురం,మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షునిగా కార్యకర్తల సమక్షంలో అమరావతి ఎన్టీఆర్ భవన్లో పదవీ బాధ్యతలు చేపట్టినపల్లా శ్రీనివాసరావుని మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## జిల్లా కలెక్టర్ను కలిసిన ద్వారకాతిరుమల ఆలయ ఈఓ



**ఏలూరు,మేజర్ న్యూస్:** జిల్లా కలెక్టర్ కె.వెట్రి సెల్విని శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాన్ని, శ్రీవారి శాలువాని అందించి అభినందనలు తెలియజేసిన ద్వారకా తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానం ఈఓ వేంద్రత్రినాధరావు.ఈ సందర్భంగా ద్వారకాతిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించు కునేందుకు రావలసిందిగా త్రినాధరావు జిల్లా కలెక్టర్ కె.వెట్రి సెల్విని కోరారు.

## ఇన్సూరెన్స్ తక్షణమే విడుదల చేయాలి

**– విద్యుత్ శాఖ అధికారులకు మంత్రి పార్ధసారధి ఆదేశం**



**ఆగిరిపల్లి,మేజర్ న్యూస్:** బాధితుల కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ,సమాచార శాఖ మంత్రి మంత్రి కొలుసు పార్ధసారధి భరోసా ఇచ్చారు. ఈదులగూడెం గ్రామానికి చెందిన పండుబోయిన నాగేశ్వరరావు (43) గత వారం 22 వ తేదీన తన కౌలుభూమిలో పొలంపని నిమిత్తం వెళ్లి ప్రమాద వశాత్తు విద్యుత్తు షాక్ గురై అక్కడికక్కడే మరణించాడు.తనపొలంలో విద్యుత్ స్తంభాల వైర్లు వేలాడి ఉండడంతో ప్రమాదవశాత్తు తగిలి అక్కడికక్కడే మరణించడం జరిగింది. నాగేశ్వరరావు కి భార్య ,ఇద్దరు పిల్లలు ఉన్నారు పాప శిరీష పెళ్లికాగా కుమారుడు నాగబాబు ఉన్నారు కుటుంబాన్ని శుక్రవారం సాయంత్రం పరామర్శించిన మంత్రివర్యులు బాధిత కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. విద్యుత్ శాఖ అధికారులను పిలిపించి శాఖ పరమైన తప్పిదాలపై ,అజాగ్రత్తపై మండిపడి గట్టి గా హెచ్చరించారు.

## 30న కొవ్వలి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆక్యుపంక్చర్ శిబిరం



**నర్సాపురం,మేజర్ న్యూస్ :** కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడు ఆధ్వర్యంలో పట్టణంలోని 31వ వార్డు చిన్న మామిడిపల్లిలో నాగారమ్మ గుడి వద్ద ఉచితఆక్యు పంక్చర్ వైద్య శిబిరం జూన్ 30వ తేదీ ఆదివారం ఉదయం 9గంటల నుండిజరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.తల,మెడ ,మడమ, మోకాళ్ళు తదితర దీర్ఘకాలిక నొప్పులు, స్త్రీ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న వారికి ప్రముఖ ఆక్యుపంక్చర్ వైద్యులు, కొవ్వలి ఫౌండేషన్ నిర్వాహకులు కొండా శ్రీధర్ వైద్యం ద్వారా ఉపశమనం కలిగిస్తారు. నరసాపురం పరిసర ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కొవ్వలి రామ్మోహన్ నాయుడు కోరారు. మరిన్ని వివరాలకు మా ఫోన్ నెంబర్ 9985678881 సంప్రదించాలని సూచించారు.

# డయేరియా వ్యాప్తిని అరికట్టేందుకు చర్యలు

**- జిల్లా గ్రామ పంచాయతీ అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాథ్**





**నిడమర్రు,మేజర్‌న్యూస్:** జిల్లాలో డయేరియా వ్యాప్తిని పూర్తిస్థాయిలో అరికట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామని జిల్లా గ్రామ పంచాయతీ అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాథ్ అన్నారు. జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి ఆదేశాలు మేరకు జిల్లా అధికారుల బృందం 'స్టాప్ డయేరియా క్యాంపైన్' కార్యాచరణలో భాగంగా నిడమర్రు మండలంలో పలు గ్రామాలలో పారిశుధ్యం, స్వచ్ఛ త్రాగునీరు సరఫరా పరిశీలించారు. శుక్రవారం మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలోమండలస్తాయి అధికారులు, గ్రామస్తాయి సిబ్బందితోడయేరియావ్యాప్తి నివారణ చర్యలపై తీసుకోవల్సిన అంశాలపై జిల్లా గ్రామ పంచాయతీ అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాథ్ సమీక్షించారు. ఈ సందర్భంగా డీపీఓ శ్రీనివాస విశ్వనాథ్ మాట్లాడుతూ వర్షాకాలం సందర్భంగా డయేరియా కేసులు కొన్ని గ్రామాలలో నమోదు అవుతున్నాయని ఇందుకోసం కలెక్టర్ వెట్రిసెల్వి ఆదేశాలు మేరకు జిల్లాస్థాయిలో కోఆర్డినేషన్ కమిటీ ఏర్పడిందని, కంట్రోల్ రూమ్ కూడా ఏర్పాటు చేసారని జిల్లా స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు ఇప్పటికే పటిష్టమైన నియంత్రణ చర్యలు చేపడుతున్నామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జూలై, 1 నుంచి ఆగస్టు నెల చివరి వరకు డయేరియా నిర్మూలనపై అవగాహన కార్యక్రమాలు చేపట్టేందేకు కార్యాచరణ సిద్ధం చేశామన్నారు. ఇందుకోసం జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీని ఏర్పాటు చేశామన్నారు.

డయేరియా వ్యాప్తి నివారణ చర్యల్లో బాగంగా త్రాగునీరు కలుషితంకాకుండాజిల్లావ్యాప్తంగాఉన్నా1500ఓ.హెచ్.ఆర్ ట్యాంకులు,44 సి.పి.డబ్ల్యూ స్కీంలు, 2000 త్రాగునీటి బోరులు, 3000 చేతి కుళాయిలు శుభ్రం చేయడం జరుగుతుందన్నారు. సుమారు 1400 మంది పారిశుధ్య కార్మికులను,2000 మంది గ్రామస్తాయి సిబ్బందిని స్టాప్ డయేరియా క్యాంపైనులో వినియోగించునున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య శాఖ అధికారి సమిష్ట, యస్ఈ ఆర్ డబ్ల్యూ యస్ సత్యనారాయణ తదితరులు క్షేత్రస్థాయి పర్యటన చేసి పారిశుధ్య నిర్వహణ, ప్రజలకుస్వచ్ఛ త్రాగునీరు అందించడంలో సిబ్బందికి పలు సూచనలు చేసారు.

## హామీలు నెరవేర్చటం చంద్రబాబుకే సాధ్యం

**- దేశం నేత కొల్లు**



**నరసాపురం,మేజర్‌న్యూస్:**ఎన్నికలలోఇచ్చిన హామీలు నెరవేర్చడం తెలుగుదేశం పార్టీ అధినాయకుడు నారా చంద్రబాబు నాయుడుకే సాధ్యమనిఆ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొల్లు పెద్దిరాజు అన్నారు. శుక్రవారం ఆయన సూర్య ప్రతినిధితో మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఈ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని, రాష్ట్రానికి వచ్చే ఆదాయం అంతా తన సలహాదారుల జీతభత్యాలకి ఖర్చు చేశారన్నారు. ముఖ్యమంత్రి 3కిలోమీటర్‌లు వెళ్లవలసివస్తే హెలికాప్టర్ ఉపయోగించేవారని, రాష్ట్రానికి వచ్చిన సంపద అంతా ఆర్భాటాలకు ఖర్చు చేశారన్నారు. ప్రణాలిక, అభివృద్ధి లేకుండా యువతకు ఉపాధి అవకాశాలు లేకుండా రాష్ట్ర భవిష్యత్తు నాశనం చేశారు అన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఉద్యోగాలు భర్తీకి నోటిఫికేషన్ ఇచ్చారని, ఎన్నికలలో హామీ ఇచ్చినట్లుగానే పెన్షన్ 3000 నుండి 4000 కి పెంచి, గత మూడు నెలలకు సంబంధించిన 3000 కూడా జులై ఒకటో తారీఖున అందజేయబోతున్నట్లు తెలిపారు. వృద్ధులు వేతంతులు తదితరులకురు 7వేలు ఒకేసారి ఇచ్చి హామీలు నెరవేర్చే ముఖ్యమంత్రిగా చంద్రబాబు చరిత్రలో నిలిచిపోతారన్నారు. వికలాంగులకు 6000 పెన్షన్ అందించనున్నట్లు ఆయన తెలిపారు. తెలుగుదేశం, జనసేన, బిజెపిల కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలతో పాటు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తారని అభివృద్ధిఅంటేఏమిటోచంద్రబాబు నాయకత్వంలోని ప్రభుత్వం చేసి చూపిస్తుందని పెద్దిరాజు అన్నారు.

## ఎమ్మెల్యే మద్దిపాటిని కలిసిన దేవస్థానం ఈవో

ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్: గోపాలపురం నియోజకవర్గ శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజును నల్లజర్ల క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఉదయం చిన్న వెంకన్న ఆలయ ఈవో వేంద్ర త్రినాధరావు మర్యాదపూర్వకంగా కలిసి వేద పండితులచే వేద ఆశీర్వచనాలు అందించి స్వామివారి శేషవస్త్రాన్నిప్రసాదాలను సమర్పించారు. ఈవో స్వామివారి జ్ఞాపికను అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ క్రమంలో ఆలయ ఏఈఓ శ్రీనివాస్, సూపరింటెండెంట్ రమణ రాజు, ఆలయ అర్చకులు, సిబ్బంది ఉన్నారు.



## నదులు,చెరువులు,గట్లను పరిశీలించి పటిష్ఠపరచాలి





**ఏలూరు,మేజర్‌న్యూస్:** జిల్లాలోబలహీనంగాఉన్న నదులు, చెరువులు గట్లను పరిశీలించి యుద్ధప్రాతిపదికన పటిష్ఠపరచా లని జిల్లా కలెక్టర్ కె.వెట్రి సెల్వి ఇరిగేషన్ శాఖ అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్లోని గౌతమీ సమావేశపు హాలులో శుక్రవారం ప్రకృతి వైపరీత్యాల సమయాలలో తీసుకోవలసిన ముందస్తుజాగ్రత్త చర్యలపై కలెక్టర్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రి సెల్వి మాట్లాడుతూ ప్రస్తుత వర్షాకాల సీజన్లో తూఫాన్లు, వరదలు సంబంవించే అవకాశం ఉన్న దృష్ట్యా నదులు, చెరువుల గట్లు తెగి నివాసిత ప్రాంతాలు ముంపునకు గురయ్యే అవకాశం ఉన్నందున, బలహీనంగా ఉన్న గట్లనువెంటనేపటిష్టం చేయాలన్నారు.గోదావరినదికి భద్రాచలం, ధవళేశ్వరం వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక వెలువడిన వెంటనే ప్రజలను ముఖ్యంగా గర్భిణీలు, బాలింతలు, చిన్న పిల్లలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం, పునరావాస కేంద్రాల ఏర్పాటు, తదితర విధులకు సంబంధించి సిబ్బందికి విధులు కేటాయించి సిద్ధంచేయాలన్నారు. పునరావాస కేంద్రాలు ఏర్పాటు, భోజన, వసతి సదుపాయాలు, త్రాగునీరు, పారిశుద్ధ్యం, వైద్యకేంద్రాలు,తదితర ఏర్పాట్లకు సిద్ధంగా ఉండాలన్నారు.తూఫాన్, వరద ప్రభావిత ప్రాంతాలకు ముఖ్యంగా గిరిజన మండలాలైన కుక్కునూరు,వేలేరుపాడు, పోలవరం మండలాల్లోని మారుమూల పల్లె ప్రాంతాలకువరదలసమయంలో రాకపోకలకు ఇబ్బంది ఏర్పడుతుంది,కావుననిత్యావసరసరుకులను ముందుగానే పంపించాలన్నారు. ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి ఎం.సూర్య తేజ,జిల్లా రెవిన్యూ అధికారి డి.పుష్పమణి,ఆర్డిఓ లు ఎన్.ఎస్.కె. ఖాజావలి,కె.అద్దయ్య, గృహనిర్మాణ సంస్థ పీడీ రవికుమార్, ఆర్ డబ్ల్యూ ఎస్ ఎస్ఈ సత్యనారాయణ, వివిధ శాఖల అధికారులు, ప్రభృతులు పాల్గొన్నారు.

## Publication

I, kaniti Shanti,wife of Srinivasa Rao, palakollu, hear-by publishing that I have purchased a house plot in Kumudavalli village plot no.27B, to an extent of 99.64 sq.yards in RS no.185/3,on 11.4.2017 wide document number no.1519/2017, SRO palakollu from K.Laxmi w/o Trinadharao. I also purchased house flat flat to an extent of 126.55 sq.yards from K.Bala gangadhar tilak wide document number 4889/2011 SRI Gunupudi. I am n position and enjoyment since then. On 21.06.2024 morning I put the original title deeds along with other papers in a cover went to Gopuram centre on cycle for getting Xerox copies. When I reached there i found that the was lost, immediately i went back and searched in the en-route but couldn't find. I request the public to kindly handover to me in the following address if found by any one. I further declaring that the use of those title deeds in any manner is illegal and necessary criminal and civil proceedings will be initiate if it is found in latter.

**Kaniti Shanthi**
**D.no.21-1-4**
**Palakollu, w.g. dt.**

# ఖరీఫ్ పంట నష్ట పోకుండా జాగ్రత్త వహించాలి

## – రైతులకు జేసి కలెక్టర్ సి.వి.ప్రవీణ్ ఆదిత్య సూచన





**మవరం,మేజర్ న్యూస్:** స్థానిక వశిష్ట కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా జాయింట్ కలెక్టర్ సి.వి.ప్రవీణ్ ఆదిత్య ఖరీఫ్ సాగు సన్నదతపై సంబంధిత అధికారులతో శుక్రవారం సమీక్షించారు.

ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ నవంబర్, డిసెంబర్ నెలలో వాయుగుండాలు కారణంగా తుఫాన్లు ఏర్పడే అవకాశం ఉందని, ఆ సమయంలో పంట నష్టపోకుండా త్వరితగతిన ఊడుపులను పూర్తిచేసి, సకాలంలో పంట కోతలను పూర్తి చేయాలన్నారు. వ్యవసాయ అధికారులు ఈ విషయమై రైతులలో పూర్తి అవగాహన కలిగించాలన్నారు. జిల్లాలోని 20 మండలాల్లో 96,925 సాగుభూమి ఉండగా, ఖరీఫ్ లో 86,831 హెక్టార్లు వరి పంట సాగుకు లక్ష్యంగా నిర్ణయించడం జరిగిందన్నారు. అత్యధికంగా తాడేపల్లిగూడెం మండలంలో 10,224 హెక్టార్లు, అత్యల్పంగా మొగల్తూరు మండలంలో 333 హెక్టార్ ల్లో వరి సాగు జరుగుతుందన్నారు. జిల్లాకు 15,032 మట్టి నమూనాలు సేకరణ లక్ష్యం కాగా, 2023 ఖరీఫ్ కు పదివేల మట్టి నమూనా సేకరణకు మండలాల వారి లక్ష్యాలను నిర్ణయించడం జరిగిందన్నారు. జిల్లాకు 48,463 క్వింటాళ్ల వరి విత్తనాలు అవసరం కాగా 85 క్వింటాళ్ల విత్తనాలను కేజీ ఐదు రూపాయలు చొప్పున సబ్సిడీపై అందజేయడం జరిగిందన్నారు. 2023-24 సంవత్సరానికి 84,185 సీసీఆర్‌సి కార్డులు అందజేయడం లక్ష్యం గాక, 90,053 సిసిఆర్సి కార్డులను అందజేయడం జరిగింది అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి జెడ్.వెంకటేశ్వర రావు, డ్రైన్ ఈ.ఈ ఎం.వి.వి కిషోర్, కెనాల్స్ ఈఈ ఎం.దక్షిణామూర్తి, వ్యవసాయ, ఇరిగేషన్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సత్యసాయి సేవలు ప్రశంసనీయం

## - కమిషనర్ వెంకట కృష్ణ



**ఏలూరు,మేజర్ న్యూస్:** సత్యసాయి సేవాసంస్థల ద్వారా నిర్వహించే సేవా కార్యక్రమాలు ప్రశంసనీయం అని అని. మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సంక్రాంతి వెంకట కృష్ణ అన్నారు. ఏలూరు సత్యసాయి సేవాకేంద్రంలో విద్యార్థులకు నోట్ పుస్తకాలు. పెన్నులు అందచేసే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. 100 మంది విద్యార్థిని విద్యార్థులకు కమిషనర్ పుస్తకాలు అంద చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సత్యసాయి చెప్పిన మార్గం లో నడుచుకుంటూ అభివృద్ధి చెందాలని సూచించారు. అందర్నీ ప్రేమించు. అందర్నీ సేవించు అనే సాయి సూక్తి స్ఫూర్తి దాయకం అని చెప్పారు.సంస్థల జిల్లా అధ్యక్షుడు కానుమిల్లి శశి శేఖర్ మాట్లాడుతూ ప్రతీ విద్యా సంవత్సరం లోనూ తమ సంస్థ ల ద్వారా విద్యార్థుల కు పుస్తకాల పంపిణీ చేస్తామని తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి పెదపాడు సమీపంలో సత్యసాయి విద్యాలయ ప్రారంభానికి అడుగులు వేస్తున్నామన్నారు..ఈ కార్యక్రమంలో పైడేటి రామారావు ,కెవెంకటేశ్వరరావు. వై వెంకటేశ్వరరావు. సోడిశెట్టి శాంత కుమార్, పాలడుగు శ్రీరంగం విద్యార్థుల తల్లిదండ్రులు, సంస్థలు సభ్యులు పాల్గొన్నారు.

# విద్యా రంగ సమస్యలు పరిష్కరించాలి : పిడిఎస్‌యు



**ఏలూరు,మేజర్ న్యూస్:** విద్యా రంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం పిడిఎస్‌యు ఆధ్వర్యంలో ఏలూరు డివైఈఓ(ఇంచార్జ్) అల్లూరి ప్రకాష్‌కి సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షుడు కాకినాని మాట్లాడుతూ పి.డి.ఎస్.యు రాష్ట్ర కమిటీ ఇచ్చినటువంటి పిలుపులో భాగంగా ఈనెల 14వ తేదీ నుంచి 27వ తేదీ వరకు ప్రభుత్వ పాఠశాలల్లో వివిధ అంశాలు వారీగా సర్వే నిర్వహించడం జరిగిందని ఈ సర్వేలో తమ దృష్టికి అనేక అంశాలు వచ్చాయని అందులో ప్రధానంగా విద్యా సంవత్సరం ప్రారంభమై దాదాపు రెండు వారాలు కావచ్చును పూర్తిస్థాయిలో పాఠ్యపుస్తకాలు విద్యార్థులకి అందలేదని, విద్యాకానుకలో ఇచ్చేటువంటి యూనిఫామ్, షూ, బ్యాగులు విద్యార్థులకు పూర్తిస్థాయిలో అందలేదని నాని తెలిపారు. ఈ విద్యా సంవత్సరం నుంచి సిబిఎస్‌సి సిలబస్ అందుబాటులోకి తీసుకొచ్చిన నేపథ్యంలో ఐటి (ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ) సబ్జెక్ట్ చెప్పేటువంటి ఇన్‌స్టక్టర్‌లను నియమించకపోవడం వల్ల విద్యార్థులు, ఉపాధ్యాయులకు గందరగోళానికి గురవుతున్నారని నానితెలిపారు. వెంటనే ఐటీ సబ్జెక్టు ఉన్నటువంటి పాఠశాలకి ఇన్ స్టక్టర్ లను నియమించాలని కాకినాడ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్. విష్ణు, డి. రాజేష్,యం. క్రాంతి, యు. మనీ తదితరులు పాల్గొన్నారు.

# షార్ట్ సర్క్యూట్‌తో కారులో మంటలు



ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్: స్థానిక యూనియన్ బ్యాంక్ ఎటిఎం ఎదురుగా మారుతి 800 కారులో ఒక్కసారిగా మంటలు ఎగిసిపడ్డాయి. చిన్న వెంకన్న ఆలయ దర్శనానికి విచ్చేసిన భీమవరం వాస్తవ్యులు శివారపు చల్లారావు కుటుంబ సభ్యులు స్వామివారి దర్శనం అనంతరం స్థానిక హెూటల్లో టిఫిన్ నిమిత్తం కారును పార్క్ చేశారు. ఒక్కసారిగా కారు నుండి మంటలు చెలరేగాయి. స్థానికులు వెంటనే స్పందించి మంటలను అదుపు చేశారు.ఆ సమయంలో కారులో ఎవరు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది.

# బొమ్మి రంగారావు ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలి



**ఏలూరు,మేజర్ న్యూస్:** ప్రముఖ అభ్యుదయ వాది వామపక్ష అభిమాని కీర్తిశేషులు బొమ్మి రంగారావు ఆశయాలను ఆదర్శంగా తీసుకొని కొత్తపేటలో ప్రజా సమస్యల పరిష్కారానికి,బొమ్మ రంగారావు స్మారక గ్రంథాలయ అభివృద్ధికి పార్టీ శ్రేణులు కృషి చేయాలని సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. స్థానిక కొత్తపేటలో శుక్రవారం ఉదయం ఏఐవైఎఫ్ నిర్వహిస్తున్న బొమ్మ రంగారావు స్మారక గ్రంథాలయం వద్ద బొమ్మ రంగారావు 29వ వర్ధంతి కార్యక్రమాలు రంగారావు స్మారక ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ట్రస్ట్ కార్యదర్శి చింతల సూర్యనారాయణ అధ్యక్షత వహించారు. బొమ్మ రంగారావు చిత్రపటానికి సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య పుష్పమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సేవలను బండి వెంకటేశ్వరరావు మన్నవ కృష్ణ చైతన్య ఉప్పులూరి హేమ శంకర్ మాట్లాడుతూ బొమ్మి రంగారావు కుటుంబ సభ్యులు గ్రంథాలయ నిర్వహణకు అందిస్తున్న సహాయాన్ని కొనియాడారు. రంగారావు తనయుడు బొమ్మి మురళి మాట్లాడుతూ గ్రంథాలయ నిర్వహణకు యువత ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ మాజీ నాయకులు ఎస్ సంజీవరావు మాజీ కార్పొరేటర్ ఆర్నెపల్లి మధు మాట్లాడుతూ బొమ్మ రంగారావు కుటుంబాన్న అభినందించారు.స్థానిక నరసింహ మున్సిపల్ ప్రైమరీ స్కూల్లో పిల్లలకు అంగన్వాడి పిల్లలకు పుస్తకాలు పెన్నులు పెన్సిల్స్ పలకలు ట్రస్ట్ బోర్డు సభ్యులు బహుకరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు కడుపు కన్నయ్య కొత్తల రాము పాలరామకృష్ణ రెడ్డి నాగేశ్వరరావు జి స్వాతి ఎస్ గిరి పాల జగ్గారావు సిపిఎం నాయకులు బొచ్చ సింహాచలం బి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ఎల్లప్పుడూ ప్రోత్సాహం - 3ఎఫ్ డైరెక్టర్ ఓపీ గొయంక

## – 160మంది జర్నలిస్టుల పిల్లలకు ఉచితంగా బుక్స్, స్టేషనరీ వితరణ



**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్:** జర్నలిస్టులకు తమ సంస్థ నుంచి ప్రోత్సాహం ఎల్లప్పుడూ ఉంటుందని 3ఎఫ్ ఇండస్ట్రీ డైరెక్టర్ ఓపీ గొయంక అన్నారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలో జర్నలిస్టుల పిల్లలకు అవసరమైన నోట్ బుక్స్ స్టేషనరీని వారి స్వాభిమాన్ ఫౌండేషన్ ద్వారా సుమారు 160మంది జర్నలిస్టు పిల్లలకు శుక్రవారం తాడేపల్లిగూడెం నియోజకవర్గం పెంటపాడు మండలం ప్రతిపాడులోని ఫుడ్ ఫాట్స్ అండ్ ఫెర్టిలైజర్స్ ప్రాంగణంలో అందజేశారు.ఈ సందర్భంగా ఓపీ గోయంకా మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో చేస్తున్న ఇటువంటి కార్యక్రమాలకు సహకరిస్తామన్నారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు తమ్మిశెట్టి రంగ సురేష్ ఇతర సభ్యులు చేస్తున్న సేవలను ఆయన అభినందించారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రంగ సురేష్ మాట్లాడుతూ తమ కార్యవర్గం ఏర్పాటైన నాటి నుంచి జర్నలిస్టుల సంక్షేమం విషయంలో ముందుగా చెప్పిన ప్రకారం కార్యక్రమాలను దిగ్విజయంగా నిర్వహిస్తున్నామన్నారు. పది రోజులు ముందుగానే చెప్పినప్పటికీ వెంటనే స్పందించిన సంస్థ డైరెక్టర్ ఓపీ. గోయంకా, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రణవ్ గొయంక, హెచ్ఆర్ బ్లాక్ జనరల్ మేనేజర్ జనార్ధన్, సత్యనారాయణలకు, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి, సిబ్బంది శ్రీనివాస్ తదితరులకు ఈ సందర్భంగా ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు చింతకాయల దొరబాబు,కోశాధికారి శీలి రాజు,ఆర్గనైజింగ్ కార్యదర్శి సరికొండ రవికుమార్ రాజు,జిల్లా సంఘ నాయకులు ఎస్.లక్ష్మయ్య,బాసంశెట్టి బాల బాలాజీ,ప్రెస్ క్లబ్ సహాయ కార్యదర్శి కొత్తపల్లి గోపిచంద్, సభ్యులు పుండరీకాక్షుడు, ఆకుల రాంప్రసాద్, వెజ్జు నాగ వెంకట రమేష్, గంట శివ, గంట శ్రీనివాస్, ఆకుల రమేష్, కుందేటి నాగేశ్వరరావు, దేవ శివ, అయితం ప్రసాద్, గారపాటి ప్రసాద్, చిట్రోజు కృష్ణ,శీలి నరేష్, దేవ శివ, నాగేశ్వరరావు, సనపల భాను, వెంకట రత్నం,చందు, డెస్క్ జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం బకాయి సొమ్ములు వెంటనే చెల్లించాలి

**– సుంకరివారితోట ఆర్ బి కే వద్ద రైతులు, కౌలు రైతులు ధర్నా**




**ఏలూరు,మేజర్ న్యూస్:** ధాన్యం బకాయి సొమ్ములు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఏలూరు సుంకరివారితోట రైతు భరోసా కేంద్రం ముందు రైతులు,కౌలు రైతులు ధర్నా నిర్వహించారు. ధాన్యం సొమ్ములివ్వకపోతే సార్వా సాగు చేయలేమంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ధాన్యం బకాయిలు వెంటనే చెల్లించాలంటూ నినాదాలు చేశారు.

ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ మాట్లాడుతూ ధాన్యం బకాయి సొమ్ములపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని కోరారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో రబీ ధాన్యం రైతులు, కౌలు రైతులు అమ్మి 2నెలలు దాటిపోతున్నా ధాన్యం సొమ్ములు చెల్లించకపోవడం అన్యాయమని విమర్శించారు.జిల్లాలో దాదాపు రూ. 240 కోట్లు ధాన్యం బకాయి సొమ్ములు రైతులకు,కౌలు రైతులకు చెల్లించాల్సి ఉందన్నారు. ఖరీఫ్ సాగు సమయం ముందుకు రావడంతో విత్తనాలు కొనుగోలు చేయడానికి కూడా చేతిలో పెట్టుబడికి సొమ్ములు లేక అన్నదాతలు అల్లాడిపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రైతు భరోసా కేంద్రం అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బైరెడ్డి లక్ష్మణరావు, చిన్ని పోతురాజు, అన్నంరెడ్డి రంగారావు,ఎ. నాగరాజు, ధర్మవరపు రాము, ధర్మవరపు చిన్న తదితరులు పాల్గొన్నారు.

# కలుషిత ఆహారం వల్ల 14 మందికి అస్వస్థత

**జంగారెడ్డిగూడెం ఏరియా ఆసుపత్రికి తరలింపు**




**బుట్టాయిగూడెం,మేజర్ న్యూస్ :** ఫుడ్ పాయిజన్ వల్ల 14 మంది కూలీలు అస్వస్థత గురయ్యారు. అర్ధరాత్రి సుమారు రెండు గంటలకు ఒక్కసారిగా 14 మంది అస్వస్థతకు గురవడంతో స్థానిక ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. 14 మందిని జంగా రెడ్డిగూడెం ఏరియా ఆసుపత్రికి తరలించగా మరి కొంతమందికి ఆసుపత్రిలో వైద్య సేవలు అందించడంతో ఆరోగ్యం కుదుటపడడంతో అందరు ఊపిరి పీల్చుకున్నారు. బాధితులు తెలిపిన వివరాలు ప్రకారం పల్నాడు జిల్లా కొత్తపాలెం గ్రామానికి చెందిన కొంతమంది పొగాకు పనుల నిమిత్తం మండలంలోని దొర మామిడి గ్రామానికి వచ్చినట్లు తెలిపారు. భోజనం చేసిన తరువాత అర్ధరాత్రి రెండు గంటల సమయంలో వాంతులు అయినట్లు తెలిపారు. అ సమయంలో కొంతమందిని స్థానిక ఆసుపత్రికి తీసుకువెళ్లగా వైద్య సేవలు అందించడంతో నయమైనట్లు తెలిపారు. 14 మందిని 108 వాహనంలో జంగారెడ్డిగూడెం ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. అందరి ఆరోగ్యం కుదుట పడటంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఫుడ్ పాయిజన్ వల్ల జరిగిందా లేక కలుషిత నీటి వల్ల ఏమైనా ఇబ్బంది కలిగిందా అనేది తెలియ రాలేదని బాధితులు తెలియజేశారు.

# డిప్యూటీ కమిషనర్ ఎన్.రాధ బదిలీ

**– తక్షణమే సిడి.ఎం.ఏ కీ రిపోర్ట్ చేయాలంటూ ఆదేశాలు**

**ఏలూరు,మేజర్ న్యూస్:** ఏలూరు నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ గా పనిచేస్తున్న ఎన్.రాధ ను బదిలీ చేస్తూ తక్షణమే సిడీ.ఎం.ఏలో రిపోర్ట్ చేయాలని సిడీ.ఎం.ఏ సి.శ్రీధర్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో మెడికల్ కాలేజీలో సోషల్ సైన్స్ లెక్చరర్గా పని చేస్తున్న ఆమె డిప్యూటేషన్ పై ఏలూరు మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్గా గత కొంతకాలంగా పనిచేస్తున్నారు. ఆమె చేరినప్పటి నుంచి పలు అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటూ వస్తున్నారు. ఆమెపై, కార్పొరేషన్ కు సంబంధించిన పలు అవినీతి ఆరోపణలను ప్రశ్నిస్తూ గతంలో. ప్రస్తుత ఏలూరు నియోజకవర్గం శాసనస భ్యులు బడేటి రాధాకృష్ణయ్య ఆమె అవినీతి ఆరోపణలపై విలేకరుల సమావేశాలను నిర్వహించారు.

తాజాగా ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి నారాయణని కలిసిన కొన్ని క్షణాల్లోనే ఏలూరు డిప్యూటీ కమిషనర్గా పనిచేస్తున్న ఎన్ రాధాను సిడిఎంఏలో రిపోర్ట్ చేయాలంటూ ఉత్తర్వులు రావడం నగరపాలకసంస్థలో చర్చనీయాంశంగా మారింది. ఈ విషయాలపై ఆమె ఏ విధంగా స్పందిస్తారో వేచి చూడాలి.

# ప్రజా సమస్యలపై మ్మెల్యే బడేటి చంటికి సిపిఎం వినతి

**ఏలూరు,మేజర్ న్యూస్:** ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య ను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు శుక్రవారం సిపిఎం నగర కార్యదర్శి పి.కిషోర్ ఆధ్వర్యంలో ఆ పార్టీ నగర నాయకత్వం కలవడం జరిగింది. ఏలూరు ఎమ్మెల్యేగా గెలుపొందిన ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి)ని మొదట సిపిఎం ప్రతినిధి బృందం అభినందించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సిపిఎం నగర కార్యదర్శి కిషోర్ మాట్లాడుతూ ఏలూరు మున్సిపల్ కార్పొరేషన్ లో పేదలని నివసిస్తున్న మురికి వాడలలో ప్రజా సమస్యలుపరిష్కరించాలని కోరారు. ప్రధానంగా కార్పొరేషన్ లో కలిసిన ఏడు విలీన గ్రామాల్లోని ప్రజల సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు. ఆ గ్రామాలలో ప్రజలు తాగునీరుకు గోదావరి జలాలను అందించాలని విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వా నిర్లక్ష్యానికి గురైన టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు వెంటనే స్వాధీనం చేయాలని కోరారు. పాత ఇందిరమ్మ కాలనీలు జగనన్న కాలనీలలో ప్రజల సమస్యలు పరిష్కరించాలని అన్నారు. ఏలూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల కు భవనాలు నిర్మించాలని అన్నారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీ పేరుతో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సేవలు రద్దు కావడంతో ఏలూరు,జిల్లా ప్రజలు సత్వర వైద్యం అందటం లేదని, మెడికల్ కాలేజ్ పూర్తిగా రూపుదిద్దుకోలేదని,ఈ నేపథ్యంలో ఏలూరులో ఏరియా ఆసుపత్రిని (సెకండ్ రిఫరల్) ఏర్పాటు చేయాలని అన్నారు. శనివారపు పేట కాజ్వే వంతెన నిర్మించాలని కోరారు. ప్రజా సమస్యల పై సావధానంగా విన్న ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి) మాట్లాడుతూ ఏలూరులో గల



ప్రజా సమస్యలపై ఇప్పటికే తాను ఒక అధ్యయనం చేశానని, ప్రాధాన్యత క్రమంలో ఒక్కొక్కటి సమస్యను పరిష్కారం కు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేతో జరిగిన చర్చల్లో సిపిఎం నగర నాయకులు వి సాయిబాబు, గొట్టాపు రవి కిషోర్, కె రామాంజనేయులు,బి జగన్నాధర రావు, వి వివిఎన్ ప్రసాద్, ఎం.అరుణకుమారి, సిహెచ్. రాజ్యలక్ష్మి, జి. శారద తదితరులు పాల్గొన్నారు.

# డ్రైవర్ నిర్లక్ష్యం వల్ల వ్యక్తి మృతి



**కైకలూరు,మేజర్ న్యూస్:** కైకలూరు మండలం గుమ్మలపాడు గ్రామానికి చెందిన యాళ్ల భీమరాజు తండ్రి రాజారావు (45) అనే వ్యక్తిని లారీ ఢీకొనడంతో మృతి చెందాడు. ఆయన తన ద్విచక్ర వాహనంపై పశ్చిమగోదావరి జిల్లా ఆకువీడు నుంచి ఏలూరు జిల్లా కైకలూరు వైపు వస్తుండగా రాత్రి సమయంలో ఉప్పుటేరు వంతెన దాటిన వెంటనే మృతుడు ప్రయాణం చేస్తున్న మోటార్ సైకిల్ ను వెనకనుంచి ఒక లారీ డ్రైవర్ అజాగ్రత్తగా, నిర్లక్ష్యంగా లారితో ఢీకొట్టడంతో అక్కడికక్కడే యాళ్ళ భీమరాజు చనిపోయాడు. నేరస్థలను పరిశీలించిన కైకలూరు రూరల్ ఎస్సై టి రామకృష్ణ కేసు నమోదు చేసి మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కైకలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# పిజిసెట్లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థుల ప్రతిభ

**ఏలూరు,మేజర్ న్యూస్:** స్థానిక ఏలూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఆంధ్ర విశ్వవిద్యాలయం నిర్వహించిన పీజీ సెట్–2024లో వివిధ సబ్జెక్టుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ గుత్తా గిరిబాబు ఒక ప్రకటనలో తెలియజేశారు.ఎంకాం విభాగంలో ఎస్ శ్యామ్ నాగ అచ్యుత్ 49వ ర్యాంకు,ఎంఎస్సీ జువాలజీ విభాగంలో కే నవీన్ కుమార్, పి దుర్గాప్రసాద్, పి దుర్గా భాను గాయత్రి ,బి స్మితా బ్లెస్సీ, కే స్వాతి, టి శిరీష వరుసగా 68 ,260, 455, 500 ,627, 747 ర్యాంకులు సాధించారని తెలియజేశారు. ఎంఏ ఎకనామిక్స్లో కేరమ్మకృష్ణ159వ ర్యాంకు, ఇంగ్లీషులో ఎం అనూజ 119 ర్యాంకు సాధించారని ప్రిన్సిపల్ తెలియజేశారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ వివిధ విభాగాల అధ్యాపకులు డాక్టర్ ఎం విజయకుమార్, వి వెంకట్రావు, డాక్టర్ ఎం రాంబాబు, ఎస్ సుస్మలత, ఎన్ కరుణలతలను,విద్యార్థులను అభినందించారు. 2024–25వ విద్యాసంవత్సరము నకు సంబంధించిన వివరాల కొరకు చేరదలచుకున్న విద్యార్థులు కళాశాలలో సంప్రదించగలరని ఈసందర్భంగా తెలియజేశారు.

# వర్షాకాలం...తస్మాత్ జాగ్రత్త..!



**పెదవేగి,మేజర్ న్యూస్ :** వర్షాకాలంలో వ్యాధులు ప్రభలే ప్రమాదం అధికమని, దీన్ని దృష్టిలో పెట్టుకుని వైద్య సిబ్బంది గ్రామాల్లో ము ందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని పెదవేగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం(పీహెచ్సీ) వైద్యాధికారిణి డాక్టర్ పూర్ణిమ సూచించారు. పెదవేగి పీహెచ్సీ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వైద్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఆమె మాట్లాడుతూ వర్షాలు పడే సమయంలో వర్షపునీరు నిల్వ ఉండి దోమలు పెరిగే అవకాశాలు ఉంటాయన్నారు.

ప్లాస్టిక్ గ్లాసులు,వాడని ఖాళీ తొట్టెలు, పాడేసిన టైర్లు వంటివాటిలో నీరు నిల్వ ఉండి దోమలు పెరగడానికి ఎక్కువ అవకాశాలు ఉన్నాయని చెప్పారు. కాచి చల్లార్చిన నీటిని వాడాలని, పరిసరాల పరిశుభ్రత పాటించాలని డాక్టర్ పూర్ణిమ వివరించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్వి డి.రోజీ మేరీ, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

# వైద్య సేవల్లో లోపాలుంటే చర్యలు

**– ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి**



**ఏలూరు,మేజర్‌న్యూస్:** జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం స్థానిక జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి ఆకస్మిక తనిఖీ చేసి, పలు వైద్య విభాగాలను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ ఆసుపత్రిలోని మౌలిక సదుపాయాలపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు ఓ.పి కౌంట్ గురించి అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో అత్యవసర చికిత్స విధానాన్ని, డాక్టర్లు ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న డాక్టర్ల సంఖ్యను, వివిధ రోగాలకు సంబంధించిన వైద్య విభాగాలను పరిశీలించారు. గర్భిణీ స్త్రీలకు సంబంధించిన వార్డును, ఆపరేషన్ థియేటర్ ను పరిశీలించారు.అత్యవసర మెడికల్ వార్డులో ఉన్న డాక్టర్లు, వైద్య పరికరాల పనితీరును ఆడిగి తెలుసుకున్నారు. అత్యవసర పరిస్థితిలో గల గర్భిణీ స్త్రీ చికిత్స వార్డును కలెక్టర్ పరిశీలించి వారికి అందుతున్న వైద్య సేవలను గురించి అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో రోగులకు అందజేస్తున్న మందులపై ఆరాతీశారు. ఆక్సిజన్ ప్లాంట్ ను దాని పనితీరును అడిగి తెలుసుకున్నారు.ఆసుపత్రిలో వైద్యులు విధులకు హాజరయ్యే సమయాన్ని తెలిపే డిస్ప్లే బోర్డును, ఐసియు విభాగాన్నపరిశీలించారు. ప్రతిరోజు ఆసుపత్రికి వచ్చే డెలివరీ కేసులను ఆరా తీశారు.చంటి పిల్లల విభాగాన్ని,విధుల నిర్వహించే డాక్టర్ గురించి అడిగి తెలుసుకున్నారు. కంటి పరీక్షలు విభాగాన్ని ఆమె పరిశీలించి రోజువారీ కేసుల గురించి అడిగి తెలుసుకున్నారు. వైద్య సిబ్బంది తమ విధులను సక్రమంగానిర్వర్తించాలని,తానుతరచూ ప్రభుత్వ ఆసుపత్రులను ఆకస్మిక తనిఖీ చేస్తానని, వైద్య సేవల్లో లోపాలు కనిపించినా, రోగులు ఫిర్యాదులు చేసినా సంబంధిత సిబ్బందిపై చర్యలు తీసుకుంటానని కలెక్టర్ హెచ్చరించారు. అంతకుముందు ఆరోగ్యమిత్ర,ఆరోగ్యశ్రీ కి కేంద్రానికి వెళ్లి రోగులనమోదు,అందించినసేవలను గురించి అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా మెడికల్ కాలేజికి సంబంధించిన వివరాలను, మెడికల్ విద్యార్థుల గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ ఆకస్మిక తనిఖీలో డిసిహెచ్ఎస్ పాల్‌సతీష్,ఆసుపత్రి వివిధ విభాగాల వైద్యాధి, కారులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ తన ఆలోచన సరళిని మార్చుకోవాలి

**– బిజెపి రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ 'పాక '**



**భీమవరం,మేజర్ న్యూస్:** కాంగ్రెస్ పార్టీ తన ఆలోచన సరళిని మార్చుకోవాలని, కాంగ్రెస్ పార్టీ విష ప్రచారాలను చేస్తూ విధ్వంసాలకు సృష్టించబోతుందని,కాంగ్రెస్ పార్టీకి స్థిరత్వం ఆలోచన విధానం లేదని బిజెపి రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ పాక సత్యనారాయణ విమర్శించారు. భీమవరం బిజెపి పార్టీ (కేంద్ర సహాయ మంత్రి వర్మ) కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ వామపక్షాలను కలుపుకుని వింత పోకడల ఆలోచనలతో ముందుకు సాగుతుందని, రాజ్యాంగాన్ని సవరిస్తారని విష ప్రచారాలను చేస్తుందని అన్నారు.

గడిచిన పదేళ్లలో ప్రధాని మోది పాలన అమోఘమని, రాజ్యాంగాన్ని తుచ తప్పకుండా అమలు చేసిందని మోది ప్రభుత్వమేనని అన్నారు.

ఎస్సీ ఎస్టీ హక్కులను మరుస్తారని కాంగ్రెస్ చేస్తున్న విష ప్రచారాన్ని ప్రజలు తిప్పి కొడతారని,ప్రజల మనోభావాల్ని కాంగ్రెస్ పార్టీ దెబ్బతీస్తుందని అన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వాస్తవాలను తెలుసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు నార్ని తాతాజీ,నాయకులు పేరిచర్ల సుభాష్,కాగిత సురేంద్ర,అల్లూరి సాయి దుర్గ రాజు,కోమటి రవి, కురెళ్ళ నరసింహ రావు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సూర్య విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే నాయకర్



**నర్సాపురం,మేజర్ న్యూస్ :** ఇంటర్మీడియట్ పబ్లిక్,బెటర్మెంట్ పరీక్షలలో ప్రతిభ కనబరిచిన శ్రీసూర్యజూనియర్‌కళాశాలవిద్యార్థులను శాసన సభ్యులు బొమ్మిడి నాయకర్ సబ్ కలెక్టర్ అచ్యుత్ అంబరీష్ కళాశాల ప్రాంగణానికి విచ్చేసి అభినందించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన అభినందన కార్యక్రమానికి వీరు ముఖ్యఅతిథిలుగా విచ్చేశారు. జూనియర్ ఎంపీసీ విభాగంలో అడబాల రోషిణి వెంకటలక్ష్మి, కందాల స్వప్న, పోలిశెట్టి లక్ష్మీ సాయి శ్రీ 465/470 మార్కులు సాధించి నరసాపురం టౌన్ ఫస్ట్ గా నిలిచారు. పోతా బత్తుల మానస తులసి, రావి వినయ లక్ష్మి 464/470 మార్కులు సాధించారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ అచ్యుత్ అంబరీష్ మాట్లాడుతూ " నేటి విద్యా వ్యవస్థ లో పోటీ అనేది అనివార్యంగా మారిందని, విద్యార్థి నూతన విషయాల పట్ల అధ్యయనం చేస్తేనే ఉన్నత లక్ష్యాలు చేరుకోగలడని, శ్రీ సూర్య కళాశాల ఈ తరానికి అవసరమైన విద్యను అందించడంలో ముందుంటుంది కాబట్టే విద్యార్థులు ఇంత చక్కటి ఫలితాలు సాధించారనిఅన్నారు. శ్రీ సూర్య విద్యా సంస్థలు, ఉన్నత లక్ష్యాలతోపనిచేస్తూవిద్యార్థులకు మంచి భవిష్యత్తు అందించేందుకు కృషి చేస్తున్నదని, విద్యార్థుల గెలిపే తమ గెలుపుగా భావించే విద్యా సంస్థ శ్రీ సూర్య "అనిఎమ్మెల్యే బొమ్మిడినాయకర్ అభిప్రాయపడ్డారు. జూనియర్ ఎంపీసీ విభాగంలో 400కు పైగా మార్కులు సాధించిన 90మంది విద్యార్థులను ఈకార్యక్రమంలో ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ ఘంటసాల బ్రహ్మాజీ, అకడమిక్ అడ్వైజర్ బోయి రామచంద్రారెడ్డి,డాక్టర్ ఫాజల్ డాక్టర్ కె.జానకిరామ్ డాక్టర్ ఏ ఆర్ ఎస్ కుమార్, కడలి త్రిమూర్తులు,టి. కృష్ణ గుప్తా,పి పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

# 29న జాతీయ లోక్ అదాలత్

**ఏలూరు,మేజర్ న్యూస్:** ఏలూరు జిల్లా కోర్ట్ ఆవరణలోని న్యాయ సేవా సదన్ సమావేశపు హాలులో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం ఈనెల 29వ తేదీ ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతుందని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కె. రత్న ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు.

జిల్లాలోని అన్ని కోర్ట్ లలోను జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం ఈనెల 29వ తేదీ ఉదయం 10 గంటల నుండి జరుగుతుందని రత్న ప్రసాద్ తెలియజేసారు.

# మదనగోపాల స్వామి ఆలయ చైర్మన్ యాదవులకు కేటాయించాలి



**కొయ్యలగూడెం,మేజర్ న్యూస్ :** స్వయంభుగా వెలిసిన శ్రీ రుక్మిణి సత్యభామ సమేత మదనగోపాల స్వామి ఆలయ పాలకమండలి చైర్మన్ పదవి ఈ దఫా యాదవులకు కేటాయించాలని యాదవ సంఘం నాయకులు పంది ప్రభుదాస్ కోరుతున్నారు శుక్రవారం పట్టణ యాదవ్ సంఘం ఈ మేరకు పత్రిక ప్రకటన విడుదల చేశారు దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిధిలోని సుమారు 300 సంవత్సరాల నాటి చరిత్ర కలిగిన ఈ ఆలయంలో ఇప్పటివరకు ముఖ్య పాత్ర పోషిస్తూ ఆలయ అభివృద్ధిలో తమ పాత్ర ప్రముఖంగా నిర్వహిస్తూ వస్తున్నామన్నారు అయితే గత ప్రభుత్వాలు యాదవ సామాజిక వర్గాన్ని విస్మరిస్తూ కేవలం డైరెక్టర్ల పదవులతోనే సరిపడుతూ వస్తున్నారన్నారు ఈ దఫా నూతన పాలకమండలి చైర్మన్ పదవి అయినా యాదవ సామాజిక వర్గానికి అప్పగిస్తే ఆ సామాజిక వర్గాల ప్రజలకు న్యాయం చేకూర్చగలుగుతారన్నారు.ఈ కార్యక్రమంలో కలపాల దుర్గారావు,బూసి త్రిమూర్తులు మన్నే దుర్గ యాదవ్ బూసి రాజేష్ యాదవ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో క్షేత్రస్థాయిలో పోలవరం పనులు పరిశీలన



**ఏలూరు,మేజర్‌న్యూస్:** పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ పనులు, ఆర్అండ్ఆర్ ప్యాకేజ్ పనులను క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలిస్తానని జిల్లా కలెక్టర్ కె.వెట్రి సెల్వి చెప్పారు. స్థానిక కలెక్టర్ లోని గౌతమీ సమావేశపు హాలులో శుక్రవారం ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి ఎం.సూర్యతేజ,ఇరిగేషన్, గృహనిర్మాణం, తదితర శాఖల అధికారులు పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం వివరాలు, నిర్వాసితులకు అమలుచేస్తున్న ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ వివరాలను పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా జిల్లా కలెక్టర్ కు తెలియజేసారు. పోలవరం ప్రాజెక్ట్ లో నీటి నిల్వ సామర్థ్యం,స్పిల్ వే,స్పిల్ ఛానల్, ఎగువ కాఫర్ డాం,దిగువ కాఫర్ డాం,డయాఫ్రమ్ వాల్ నిర్మాణ పనులు, డయాఫ్రమ్ వాల్ దెబ్బతిన్న ప్రాంతాలకు, తదితర వివరాలను ఇరిగేషన్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు.

పోలవరం ప్రాజెక్ట్ కారణంగా ముంపునకు గురయ్యే గ్రామాల వివరాలు, నిర్వాసితులకు నిబంధనల ప్రకారం చెల్లించాల్సిన ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్‌లో నష్టపరిహారంగా నగదు చెల్లింపు, పునరావాస కాలనీల నిర్మాణం, భూమికి భూమి, నిర్వాసితులకు ప్యాకేజ్ చెల్లింపులలో ఫిర్యాదుల పరిష్కారం,తదితర వివరాలను ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి ఎం. సూర్యతేజ కలెక్టర్‌కు వివరించారు.అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ త్వరలో పోలవరం ప్రాజెక్ట్ ను సందర్శించి క్షేత్రస్థాయిలో సమస్యలు తెలుసుకుంటానని చెప్పారు.జిల్లా రెవిన్యూఅధికారిడి.పుష్పమణి, ఆర్డిఓలు ఎన్ .ఎస్.కె.ఖాజావలి, కె.అద్దయ్య, గృహనిర్మాణ సంస్థ పీడీ రవికుమార్, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ సత్యనారాయణ, ప్రభృతులు పాల్గొన్నారు.